ఎన్నికల ప్రక్రియ షురూ

- కొత్తపేటలోని జోనల్ ఆఫీస్ కేంద్రంగా ఎన్నికల నిర్వహణ
- ఆర్‌ఓతో పాటు నలుగురు ఏఆర్‌ఓల చాంబర్ల ఏర్పాటు

చైతన్యపురి: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ మొదలైంది. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా జీహెచ్‌ఎంసీ ఈస్ట్ జోనల్ కమిషనర్ సి.పంకజను నియమించిన విషయం తెలిసిందే. కొత్తపేటలోని జోనల్ కార్యాలయం కేంద్రంగా వచ్చే ఎన్నికల నిర్వహణ జరగనుంది. జోనల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారితో పాటు నలుగురు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఏఆర్‌ఓ)ల చాంబర్లు ఏర్పాటు చేశారు. అధికార యంత్రాంగం ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి బాధ్యతలు అప్పగించే పనిని ఇప్పటికే ప్రారంభించింది.

ఎల్బీనగర్ నియోజకవర్గ ఎన్నికల అధికారులు వీరే

రిటర్నింగ్ ఆఫీసర్	ఎస్. పంకజ,	ఫోన్ నం. 9989930589
అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి-1	పి.రవీందర్‌కుమార్	ఫోన్ నం. 9989930195
అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి-2	సి.అరుణకుమారి	ఫోన్ నం. 9154299601
అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి-3	టి.దశరథ	ఫోన్ నం. 7207923087
అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి-4	బి.సునీత	ఫోన్ నం. 9849904226



పకడ్బందీగా ఏర్పాట్లు...



ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం, పోలింగ్ బూత్‌లు, పోలింగ్ ప్రక్రియ తదితరాలకు ప్రత్యేక అధికారులు, సిబ్బందిని ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగిస్తాం. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నాం. ఆయా శాఖల సమన్వయంతో సుజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నాం. నియోజకవర్గంలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. పార్టీలు ప్రచార సభలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.

–ఎస్.పంకజ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఎల్‌బీనగర్ నియోజకవర్గం

జంగ్ 2023 తెలంగాణ

తుపాకులు ఠాణాలో అప్పగించండి

16లోపు డిపాజిట్ చేయకపోతే చర్యలు: ఇన్‌స్పెక్టర్



ఇన్‌స్పెక్టర్ ప్రకాశ్‌రెడ్డి

సైదాబాద్: ఎన్నికల షెడ్యూల్ వచ్చినందు వల్ల లైసెన్స్ ఉన్న తుపాకులను పోలీస్ స్టేషన్‌లో డిపాజిట్ చేయాలని ఇన్‌స్పెక్టర్ ప్రకాశ్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 16వ తేదీ లోపు తుపాకులను పోలీస్‌స్టేషన్‌లో లేదా.. ఆయుధాల విక్రయ కేంద్రంలో డిపాజిట్ చేయాలన్నారు. అలా చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారని, లైసెన్సుదారులు డిసెంబర్ 10వ తేదీ తర్వాత తమ తుపాకులను తిరిగి తీసుకోవచ్చని అన్నారు.

◆ చాదర్‌ఘాట్ ఠాణా పరిధిలో లైసెన్స్‌డ్ తుపాకులు 58 ఉండగా, ఇప్పటి వరకు 30 తుపాకులను డిపాజిట్ చేశారని పోలీసు అధికారులు తెలిపారు. 10 తుపాకులకు మినహాయింపు ఇవ్వగా, మిగతా 18 ఆయుధాలను గడువులోపు డిపాజిట్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిపాజిట్ చేయకపోతే 251 (బి) ఆర్మ్స్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.



చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్

నోటీసులు ఇచ్చాం: సీఐ ప్రకాశ్‌రెడ్డి

ఇప్పటికే లైసెన్స్ గన్ ఉన్నవారికి నోటీసులు ఇచ్చాం. 16వ తేదీ లోపు తుపాకులను పోలీస్‌స్టేషన్‌లో డిపాజిట్ చేయాలి. కొన్ని కేటగిరీల కింద తుపాకులకు మినహాయింపు ఇచ్చాం. ఎన్నికల సమయంలో తుపాకులు దగ్గర ఉండటం చట్టరీత్యా నేరం. వారంతా ఈ విషయాన్ని గమనించాల్సి ఉంటుంది.

క్లుప్తంగా

రేపు బీజేపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

సైదాబాద్: మలక్‌పేట నియోజకవర్గ బీజేపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఆదివారం నిర్వహిస్తామని బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సైదాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మూసారాంబాగ్ డివిజన్ శాలివాహన నగర్‌లోని ఎస్‌బీఐ కాలనీ వెంకటేశ్వర కమ్యూనిటీ హాల్‌లో సమావేశం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా బీజేపీ గోవా అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ సదానంద్ సేఠ్, మలక్‌పేట మాజీ ఎమ్మెల్యే ఎన్. ఇంద్రసేనారెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జ్ గోలి మధుసూదన్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని సురేందర్‌రెడ్డి కోరారు.

నేటి నుంచి న్యాయవాదులకు క్రికెట్ పోటీలు

రంగారెడ్డి కోర్టులు: తెలంగాణ న్యాయవాదుల పరస్పర సహకార సంఘం స్థాపించి 25 ఏళ్లు కావస్తోంది. రజతోత్సవాల నేపథ్యంలో సంఘం ఆధ్వర్యంలో శనివారం నుంచి రెండు రోజుల పాటు జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని కోర్టుల న్యాయవాదులకు బీఎన్ రెడ్డి నగర్‌లోని ఏవైఆర్ స్టేడియంలో క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా సహకార సంఘం సంచాలకుడు బాచిరెడ్డి శాయిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో మొత్తం 13 జట్లు పాల్గొంటున్నాయని, ఉత్సవాల్లో భాగంగా రానున్న రోజుల్లో న్యాయవాదులకు వివిధ ఆటల పోటీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. శనివారం జరగబోతున్న పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జంట నగరాల్లోని అన్ని కోర్టుల ప్రధాన న్యాయమూర్తులు హాజరుకానున్నట్టు శాయిరెడ్డి తెలిపారు.

రేపు విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం

చైతన్యపురి: ఎల్‌బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉదయం 10 గంటలకు చింతల్‌కుంటలోని ప్రలవి గార్డెన్స్‌లో నిర్వహిస్తామని ఎల్‌బీనగర్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసచారి తెలిపారు. సమ్మేళనం ఏర్పాట్లపై శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని విశ్వబ్రాహ్మణ కులస్తులంతా కుటుంబ సభ్యులతో హాజరై విజయవంతం చేయాలని శ్రీనివాసచారి కోరారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి అందోజు శ్రీనివాసచారి, ఉపాధ్యక్షుడు నారోజు జగ్జీవన్‌చారి, కొండోజు వేనణుగోపాలచారి, పోలోజు పోలోజు రమేష్‌చారి, దార్ల శ్రీనివాసచారి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: మరమ్మతుల కారణంగా సరూర్‌నగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డివిజినల్ ఇంజినీర్ రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ లెక్చరర్స్ కాలనీ, ఆలిండియా రేడియో స్టేషన్ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. 11కేవీ సాయి కాలనీ, మదర్ డెయిరీ, సౌత్‌ఎండ్ పార్కు ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు. 11కేవీ మన్సూరాబాద్ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని డీఈ తెలిపారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

16న బీజేపీ బహిరంగ సభ

బడంగ్‌పేట్: ఈనెల 16న బడంగ్‌పేటలోని సిరిపురం యాదయ్య క్రీడా మైదానంలో బీజేపీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తెలిపారు. శుక్రవారం నాదర్‌గుల్‌లోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వస్తున్నారని అన్నారు. ప్రతి బూత్ స్థాయి నుంచి కనీసం 100 మంది వచ్చేలా కార్యచరణ రూపొందించాలని కోరారు.

డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి



సహారాస్టేట్స్ కాలనీలోని ఓపెన్ జిమ్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: డివిజన్‌లోని ప్రతి సమస్యను పరిష్కరిస్తూ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని జీహెచ్‌ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోజరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, డీపీనగర్ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ చేయాలని, గుంతలు పడిన రోడ్లకు మరమ్మతు చేయాలని కాలనీవాసులు కోరారని తెలిపారు. సహారాస్టేట్స్ కాలనీలో ఏర్పాటు చేసిన జిమ్ పరికారాలను పరిశీలించినట్లు స్పష్టం చేశారు. హయత్‌నగర్ పరిధి శ్రీకృష్ణాహిల్స్ కాలనీలో డ్రైనేజీ పనులను పర్యవేక్షించినట్లు వివరించారు. డివిజన్‌లో ఏ చిన్న సమస్య వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్‌గౌడ్, నవీన్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

రోజూ గుడ్డు తింటే రోగ నిరోధక శక్తి పెంపు

కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ ఇన్‌ఛార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి

మన్సూరాబాద్: ప్రతి రోజు ఆహారంతో పాటు గుడ్డును తీసుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ ఇన్‌ఛార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. మహావీర్ హరిణ వనస్థలి జాతీయ పార్కు (డీర్ పార్కు)లో శుక్రవారం జాతీయ గుడ్డు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్‌రెడ్డి రాంరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కరోనా అనంతరం ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. నిత్యం ఆహారంలో గుడ్డును తీసుకుంటే ప్రోటీన్లు పెరగడంతో పాటు ఆరోగ్యవంతంగా ఉండవచ్చన్నారు. జాతీయ గుడ్డు దినోత్సవాన్ని ఎగ్ ఫర్ బెటర్ లైఫ్ అనే థీమ్‌తో జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ నేతలు డాక్టర్ బాలస్వామి, మాణిక్‌రెడ్డి, ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చీర్క నర్సిరెడ్డి, విజేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి నాయకులు పన్యాల జైపాల్‌రెడ్డి, సూర్య, నరేందర్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న రాంరెడ్డి తదితరులు

బీఆర్‌ఎస్‌దే మళ్లీ విజయం



పార్థీవాడ బస్తీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం: తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, వచ్చే ఎన్నికల్లో కూడా బీఆర్‌ఎస్‌దే విజయమని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వనస్థలిపురం డివిజన్ పార్థివాడబస్తీలో కాలనీవాసులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, 9 ఏళ్లలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించిందన్నారు. మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, తనను మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, నాయకులు కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, ఖైసర్, మధుగౌడ్, వేములయ్యగౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధిని జీర్ణించుకోలేకే దుష్ప్రచారం

బీఆర్‌ఎస్ నాయకురాలు ధనలక్ష్మీ వెంకట్‌రెడ్డి

మన్సూరాబాద్: ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష పార్టీల నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్‌ఎస్ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మీ వెంకట్‌రెడ్డి విమర్శించారు. డివిజన్ పరిధి లెక్చరర్స్ కాలనీలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, ఎల్‌బీనగర్ నియోజకవర్గం ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందిందంటే కేవలం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పనితనం వల్లే సాధ్యమైందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చకు రావాలని సవాలు చేశారు. చేతకాని దద్దమ్మలా తప్పుడు కరపత్రాలను ముద్రిస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా నాయకులు తేజస్విని, అనిత, మమత, పద్మ, మాలతి, శైలజ, రాధిక, పారిజాత, సుష్మిత, లీల, సాయికుమారి, ధనలక్ష్మి, నవ్య తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ధనలక్ష్మి

విద్యాలయాలకు నిలయంగా మహేశ్వరం

- మంత్రి సబితారెడ్డి
- మీర్‌పేటలో కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశం



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

మీర్‌పేట: భవిష్యత్‌లో మహేశ్వరం నియోజకవర్గం మరో హైటెక్ సిటీగా అభివృద్ధి చెందుతుందని మంత్రి సబితారెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి మీర్‌పేట కార్పొరేషన్ జిల్లెలగూడ ఎస్‌వైఆర్ కన్వెన్షన్‌లో జరిగిన కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధుల ఆత్మీయ సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో మెడికల్ కళాశాల, మెట్రో ట్రైన్‌తో పాటు ఫాక్స్‌కాన్ వంటి సంస్థ ఏర్పాటు కానున్నాయని అన్నారు. అదే విధంగా రెండు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్, రూ.4 కోట్లతో డైట్ కళాశాల, మన ఊరు మనబడిలో భాగంగా రూ.32 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, మీర్‌పేటలో నూతన జూనియర్ కళాశాల, విద్యాలయాల్లో అదనపు తరగతి గదులు, రూ.300 కోట్లతో ముస్లిం మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలకు శంకుస్థాపనలు చేశామని, దీంతో నియోజకవర్గం విద్యాలయాలకు నిలయంగా మారిందని చెప్పారు. ముఖ్యంగా మీర్‌పేట, బడంగ్‌పేట, పరిసర మున్సిపాలిటీల్లో గొలుసుకట్టు చెరువులను రక్షించడంతో పాటు పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దామని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని.. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలని మంత్రి కోరారు. సమావేశంలో మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి, యువనాయకులు కౌశిక్‌రెడ్డి, మీర్‌పేట పార్టీ అధ్యక్షుడు కామేష్‌రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చదువుతో పాటు అన్ని పోటీల్లో ప్రతిభను చాటాలి



కార్యక్రమలో పాల్గొన్న రీజినల్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్‌ఐ ఏడుకొండలు

వనస్థలిపురం: హిల్‌కాలనీలోని బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం స్కూల్ 10వ వార్షికోత్సవ మెగా ఈవెంట్స్ నిర్వహించారు. బచ్‌పన్ స్కూల్స్ రీజినల్ డైరెక్టర్ కె.శ్రీకాంత్‌రెడ్డి, వనస్థలిపురం సబ్ ఇన్‌స్పెక్టర్ ఈ.ఏడుకొండలు ముఖ్య అతిథులుగా హాజరై వార్షికోత్సవ మెగా ఈవెంట్స్‌లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు అన్ని పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటాలని, తద్వారా మనోవికాసంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కల్పవల్లి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వడ్డెరలకు రెండు అసెంబ్లీ సీట్లు కేటాయించాలి

కాచిగూడ: అసెంబ్లీ ఎన్నికల్లో వడ్డెరలకు అత్యధిక జనాభా కలిగిన కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి టికెట్లు కేటాయించాలని ఆల్ ఇండియా వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల వెంకటేశం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. కుత్బుల్లాపూర్‌లో 35 లక్షల వడ్డెర జనాభా ఉందని, శేరిలింగంపల్లిలో 40లక్షలు ఉందన్నారు. కుత్బుల్లాపూర్ నుంచి గుంజ శ్రీనివాస్, శేరిలింగంపల్లి నుంచి జైపాల్‌కు కాంగ్రెస్ పార్టీ తరఫున టికెట్లు కేటాయిస్తే వారిని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో గెలిపించుకుంటామన్నారు.

గోవా నుంచి తెచ్చి నగరంలో అమ్మకం!

అక్రమంగా విక్రయిస్తున్న మద్యం పట్టివేత

దిల్‌సుఖ్‌నగర్: అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్న ఘటన సరూర్‌నగర్ ఎక్సైజ్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. ఎక్సైజ్ పోలీసుల కథనం ప్రకారం.. బాలాపూర్ మండలం మల్లాపూర్‌లోని ఒక ఇంటిపై ఎక్సైజ్ అధికారులు దాడి చేసి 131 రాయల్‌స్టాగ్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని దినేష్ గౌడిక్య అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు ఈ మద్యాన్ని గోవాలో తక్కువ ధరకు కొనుగోలు చేసి మల్లాపూర్ ప్రాంతంలో విక్రయిస్తున్నట్టు ఒప్పుకున్నాడు. వీటి ధర రూ. 1,20,000 ఉంటుందని అధికారులు చెప్పారు. కార్యక్రమంలో అధికారులు రవీందర్‌రావు, హనుమంతరావు, జి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను చూపిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

బతుకమ్మ సంబురాలకు ఏర్పాట్లు పూర్తి

దిల్‌సుఖ్‌నగర్: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలు నేటి (శనివారం) నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. బతుకమ్మల తయారీ కోసం పూల కొనుగోలుదారులతో శుక్రవారం మలక్‌పేటజోన్ పరిధిలోని రహదారులు, చౌరస్తాలు కిటకిటలాడాయి. కాలనీలు, చౌరస్తాలు, చెరువుల వద్ద బతుకమ్మ ఆడేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇలా ఉండగా, ఒకపక్క బతుకమ్మ సంబురాలు, మరోపక్క దేవీనవరాత్రులు, ఇంకో పక్క ఎన్నికల హడావుడి మొదలు కావడంతో కాలనీల్లో సందడి వాతావరణ నెలకొంది.



హస్తినాపురంలో బతుకమ్మల కోసం అమ్మకానికి సిద్ధంగా ఉన్న పూలు

అడ్డంకులను ఎదుర్కొని లక్ష్యాలను చేరుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రొ.రాములు

మలక్‌పేట: అడ్డంకులను ఎదుర్కొని నిలబడి లక్ష్యాలను చేరుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్, ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రాములు అన్నారు. దిల్‌సుఖ్‌నగర్ న్యూ నోబుల్ డిగ్రీ కాలేజీలో శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ-2023కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు, సామాజిక, రాజకీయ పరమైన అంశాలపై దృష్టి సారించాలన్నార. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. విద్యార్థులు ఆట పాటలతో సందడి చేశారు. కాలేజీ చైర్మన్ యాదుల్లా, ఇన్‌చార్జి గౌని చంద్రయ్య, ప్రిన్సిపాల్ ప్రేమలత, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సవాలకు ఆహ్వానం

పహాడీషరీఫ్: ఈనెల 15 నుంచి ప్రారంభం కానున్న మామిడిపల్లి బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాల్సిందిగా కమిటీ సభ్యులు శుక్రవారం మంత్రి సబితారెడ్డిని ఆహ్వానించారు. ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల వెంకటేష్, 11వ డివిజన్ కార్పొరేటర్ శివకుమార్, బీఆర్‌ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరేందర్‌గౌడ్ మంత్రికి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

పేరుకుపోతున్న చెత్తకుప్పలు

కమలానగర్‌లో తరలింపునకు నోచుకోని వైనం

వనస్థలిపురం: హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని వనస్థలిపురం కమలానగర్‌లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ అధ్వానంగా తయారైంది. కాలనీలో రోడ్డు నెం.17లో చెత్తకుప్పలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాల్సిన సిబ్బంది సరిగా విధులు నిర్వహించడం లేదని, ఇప్పటికైనా సంబంధిత శానిటేషన్ అధికారులు పట్టించుకుని చెత్త తరలింపునకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.



కమలానగర్‌లో రోడ్డు నెం.17లో పేరుకుపోయిన చెత్త

మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి

కాచిగూడ: ఆర్టీసీ ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేయనున్నట్లు కాచిగూడ డిపో మేనేజర్ రఘు ప్రకటించారు. ఆర్టీసీ కాచిగూడ డిపో మేనేజర్‌గా శుక్రవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సులను నడుపనున్నట్లు తెలిపారు. హయత్‌నగర్ -1 డిపో నుంచి బదిలీపై కాచిగూడ డీఎంగా రఘు వచ్చారు.

ఎన్నికల ప్రక్రియ షురూ

- కొత్తపేటలోని జోనల్ ఆఫీస్ కేంద్రంగా ఎన్నికల నిర్వహణ
- ఆర్‌ఓతో పాటు నలుగురు ఏఆర్‌ఓల చాంబర్ల ఏర్పాటు

చైతన్యపురి: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ మొదలైంది. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా జీహెచ్‌ఎంసీ ఈస్ట్ జోనల్ కమిషనర్ సి.పంకజను నియమించిన విషయం తెలిసిందే. కొత్తపేటలోని జోనల్ కార్యాలయం కేంద్రంగా వచ్చే ఎన్నికల నిర్వహణ జరగనుంది. జోనల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారితో పాటు నలుగురు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఏఆర్‌ఓ)ల చాంబర్లు ఏర్పాటు చేశారు. అధికార యంత్రాంగం ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి బాధ్యతలు అప్పగించే పనిని ఇప్పటికే ప్రారంభించింది.

ఎల్బీనగర్ నియోజకవర్గ ఎన్నికల అధికారులు వీరే

రిటర్నింగ్ ఆఫీసర్	ఎస్. పంకజ,	ఫోన్ నం. 9989930589
అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి-1	పి.రవీందర్‌కుమార్	ఫోన్ నం. 9989930195
అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి-2	సి.అరుణకుమారి	ఫోన్ నం. 9154299601
అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి-3	టి.దశరథ	ఫోన్ నం. 7207923087
అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి-4	బి.సునీత	ఫోన్ నం. 9849904226



పకడ్బందీగా ఏర్పాట్లు...



ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం, పోలింగ్ బూత్‌లు, పోలింగ్ ప్రక్రియ తదితరాలకు ప్రత్యేక అధికారులు, సిబ్బందిని ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగిస్తాం. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నాం. ఆయా శాఖల సమన్వయంతో సుజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నాం. నియోజకవర్గంలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. పార్టీలు ప్రచార సభలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.

–ఎస్.పంకజ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఎల్‌బీనగర్ నియోజకవర్గం

తుపాకులు ఠాణాలో అప్పగించండి

జంగ్ తెలంగాణ 2023

16లోపు డిపాజిట్ చేయకపోతే చర్యలు: ఇన్‌స్పెక్టర్



ఇన్‌స్పెక్టర్ ప్రకాశ్‌రెడ్డి

సైదాబాద్: ఎన్నికల షెడ్యూల్ వచ్చినందు వల్ల లైసెన్స్ ఉన్న తుపాకులను పోలీస్ స్టేషన్‌లో డిపాజిట్ చేయాలని ఇన్‌స్పెక్టర్ ప్రకాశ్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 16వ తేదీ లోపు తుపాకులను పోలీస్‌స్టేషన్‌లో లేదా.. ఆయుధాల విక్రయ కేంద్రంలో డిపాజిట్ చేయాలన్నారు. అలా చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారని, లైసెన్సుదారులు డిసెంబర్ 10వ తేదీ తర్వాత తమ తుపాకులను తిరిగి తీసుకోవచ్చని అన్నారు.

- చాదర్‌ఘాట్ ఠాణా పరిధిలో లైసెన్స్‌డ్ తుపాకులు 58 ఉండగా, ఇప్పటి వరకు 30 తుపాకులను డిపాజిట్ చేశారని పోలీసు అధికారులు తెలిపారు. 10 తుపాకులకు మినహాయింపు ఇవ్వగా, మిగతా 18 ఆయుధాలను గడువులోపు డిపాజిట్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిపాజిట్ చేయకపోతే 251 (బి) ఆర్మ్స్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.



చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్

నోటీసులు ఇచ్చాం: సీఐ ప్రకాశ్‌రెడ్డి

ఇప్పటికే లైసెన్స్ గన్ ఉన్నవారికి నోటీసులు ఇచ్చాం. 16వ తేదీ లోపు తుపాకులను పోలీస్‌స్టేషన్‌లో డిపాజిట్ చేయాలి. కొన్ని కేటగిరీల కింద తుపాకులకు మినహాయింపు ఇచ్చాం. ఎన్నికల సమయంలో తుపాకులు దగ్గర ఉండటం చట్టరీత్యా నేరం. వారంతా ఈ విషయాన్ని గమనించాల్సి ఉంటుంది.

క్లుప్తంగా

రేపు బీజేపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

సైదాబాద్: మలక్‌పేట నియోజకవర్గ బీజేపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఆదివారం నిర్వహిస్తామని బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సైదాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మూసారాంబాగ్ డివిజన్ శాలివాహన నగర్‌లోని ఎస్‌బీఐ కాలనీ వెంకటేశ్వర కమ్యూనిటీ హాల్‌లో సమావేశం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా బీజేపీ గోవా అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ సదానంద్ సేథీ, మలక్‌పేట మాజీ ఎమ్మెల్యే ఎన్. ఇంద్రసేనారెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జ్ గోలి మధుసూదన్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని సురేందర్‌రెడ్డి కోరారు.

నేటి నుంచి న్యాయవాదులకు క్రికెట్ పోటీలు

రంగారెడ్డి కోర్టులు: తెలంగాణ న్యాయవాదుల పరస్పర సహకార సంఘం స్థాపించి 25 ఏళ్లు కావస్తోంది. రజతోత్సవాల నేపథ్యంలో సంఘం ఆధ్వర్యంలో శనివారం నుంచి రెండు రోజుల పాటు జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని కోర్టుల న్యాయవాదులకు బీఎన్ రెడ్డి నగర్‌లోని ఏవైఆర్ స్టేడియంలో క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా సహకార సంఘం సంచాలకుడు బాచిరెడ్డి శాయిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో మొత్తం 13 జట్లు పాల్గొంటున్నాయని, ఉత్సవాల్లో భాగంగా రానున్న రోజుల్లో న్యాయవాదులకు వివిధ ఆటల పోటీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. శనివారం జరగబోతున్న పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జంట నగరాల్లోని అన్ని కోర్టుల ప్రధాన న్యాయమూర్తులు హాజరుకానున్నట్లు శాయిరెడ్డి తెలిపారు.

రేపు విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం

చైతన్యపురి: ఎల్‌బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉదయం 10 గంటలకు చింతల్‌కుంటలోని ప్రలవి గార్డెన్స్‌లో నిర్వహిస్తామని ఎల్‌బీనగర్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసచారి తెలిపారు. సమ్మేళనం ఏర్పాట్లపై శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని విశ్వబ్రాహ్మణ కులస్తులంతా కుటుంబ సభ్యులతో హాజరై విజయవంతం చేయాలని శ్రీనివాసచారి కోరారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి అందోజు శ్రీనివాసచారి, ఉపాధ్యక్షుడు నారోజు జగ్జీవన్ చారి, కొండోజు వేనుగోపాలచారి, పోలోజు పోలోజు రమేష్‌చారి, దార్ల శ్రీనివాసచారి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: మరమ్మతుల కారణంగా సరూర్‌నగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డివిజినల్ ఇంజినీర్ రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ లెక్చరర్స్ కాలనీ, ఆలిండియా రేడియో స్టేషన్ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. 11కేవీ సాయి కాలనీ, మదర్ డెయిరీ, సౌత్‌ఎండ్ పార్కు ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు. 11కేవీ మన్సూరాబాద్ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని డీఈ తెలిపారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

16న బీజేపీ బహిరంగ సభ

బడంగ్‌పేట్: ఈనెల 16న బడంగ్‌పేటలోని సిరిపురం యాదయ్య క్రీడా మైదానంలో బీజేపీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తెలిపారు. శుక్రవారం నాదర్‌గుల్‌లోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వస్తున్నారని అన్నారు. ప్రతి బూత్ స్థాయి నుంచి కనీసం 100 మంది వచ్చేలా కార్యచరణ రూపొందించాలని కోరారు.

డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి



సహారాస్టేట్స్ కాలనీలోని ఓపెన్ జిమ్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: డివిజన్‌లోని ప్రతి సమస్యను పరిష్కరిస్తూ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని జీహెచ్‌ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోజరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, డీపీనగర్ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ చేయాలని, గుంతలు పడిన రోడ్లకు మరమ్మతు చేయాలని కాలనీవాసులు కోరారని తెలిపారు. సహారాస్టేట్స్ కాలనీలో ఏర్పాటు చేసిన జిమ్ పరికారాలను పరిశీలించినట్లు స్పష్టం చేశారు. హయత్‌నగర్ పరిధి శ్రీకృష్ణాహిల్స్ కాలనీలో డ్రైనేజీ పనులను పర్యవేక్షించినట్లు వివరించారు. డివిజన్‌లో ఏ చిన్న సమస్య వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్‌గౌడ్, నవీన్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

రోజూ గుడ్డు తింటే రోగ నిరోధక శక్తి పెంపు

కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ ఇన్‌ఛార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న రాంరెడ్డి తదితరులు

మన్సూరాబాద్: ప్రతి రోజు ఆహారంతో పాటు గుడ్డును తీసుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ ఇన్‌ఛార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. మహావీర్ హరిణ వనస్థలి జాతీయ పార్కు (డీర్ పార్కు)లో శుక్రవారం జాతీయ గుడ్డు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్‌రెడ్డి రాంరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కరోనా అనంతరం ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. నిత్యం ఆహారంలో గుడ్డును తీసుకుంటే ప్రోటీన్లు పెరగడంతో పాటు ఆరోగ్యవంతంగా ఉండవచ్చన్నారు. జాతీయ గుడ్డు దినోత్సవాన్ని ఎగ్ ఫర్ బెటర్ లైఫ్ అనే థీమ్‌తో జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ నేతలు డాక్టర్ బాలస్వామి, మాణిక్‌రెడ్డి, ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చీర్క నర్సిరెడ్డి, విజేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి నాయకులు పన్యాల జైపాల్‌రెడ్డి, సూర్య, నరేందర్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు అన్ని పోటీల్లో ప్రతిభను చాటాలి



కార్యక్రమలో పాల్గొన్న రీజినల్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్‌ఐ ఏడుకొండలు

వనస్థలిపురం: హిల్‌కాలనీలోని బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం స్కూల్ 10వ వార్షికోత్సవ మెగా ఈవెంట్స్ నిర్వహించారు. బచ్‌పన్ స్కూల్స్ రీజినల్ డైరెక్టర్ కె.శ్రీకాంత్‌రెడ్డి, వనస్థలిపురం సబ్ ఇన్‌స్పెక్టర్ ఈ.ఏడుకొండలు ముఖ్య అతిథులుగా హాజరై వార్షికోత్సవ మెగా ఈవెంట్స్‌లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు అన్ని పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటాలని, తద్వారా మనోవికాసంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కల్పవల్లి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గోవా నుంచి తెచ్చి నగరంలో అమ్మకం!

అక్రమంగా విక్రయిస్తున్న మద్యం పట్టివేత



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను చూపిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

దిల్‌సుఖ్‌నగర్: అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్న ఘటన సరూర్‌నగర్ ఎక్సైజ్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. ఎక్సైజ్ పోలీసుల కథనం ప్రకారం.. బాలాపూర్ మండలం మల్లాపూర్‌లోని ఒక ఇంటిపై ఎక్సైజ్ అధికారులు దాడి చేసి 131 రాయల్‌స్టాగ్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని దినేష్ గౌడిక్య అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు ఈ మద్యాన్ని గోవాలో తక్కువ ధరకు కొనుగోలు చేసి మల్లాపూర్ ప్రాంతంలో విక్రయిస్తున్నట్టు ఒప్పుకున్నాడు. వీటి ధరం రూ. 1,20,000 ఉంటుందని అధికారులు చెప్పారు. కార్యక్రమంలో అధికారులు రవీందర్‌రావు, హనుమంతరావు, జి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అడ్డంకులను ఎదుర్కొని లక్ష్యాలను చేరుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రొ.రాములు

మలక్‌పేట: అడ్డంకులను ఎదుర్కొని నిలబడి లక్ష్యాలను చేరుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్, ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రాములు అన్నారు. దిల్‌సుఖ్‌నగర్ న్యూ నోబుల్ డిగ్రీ కాలేజీలో శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ-2023కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు, సామాజిక, రాజకీయ పరమైన అంశాలపై దృష్టి సారించాలన్నార. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. విద్యార్థులు ఆట పాటలతో సందడి చేశారు. కాలేజీ చైర్మన్ యాదుల్లా, ఇన్‌చార్జి గొని చంద్రయ్య, ప్రిన్సిపాల్ ప్రేమలత, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పేరుకుపోతున్న చెత్తకుప్పలు

కమలానగర్‌లో తరలింపునకు నోచుకోని వైనం



కమలానగర్‌లో రోడ్డు నెం.17లో పేరుకుపోయిన చెత్త

వనస్థలిపురం: హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని వనస్థలిపురం కమలానగర్‌లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ అధ్వానంగా తయారైంది. కాలనీలో రోడ్డు నెం.17లో చెత్తకుప్పలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాల్సిన సిబ్బంది సరిగా విధులు నిర్వహించడం లేదని, ఇప్పటికైనా సంబంధిత శానిటేషన్ అధికారులు పట్టించుకుని చెత్త తరలింపునకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

బీఆర్‌ఎస్‌దే మళ్లీ విజయం



పార్థివాడ బస్తీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం: తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, వచ్చే ఎన్నికల్లో కూడా బీఆర్‌ఎస్‌దే విజయమని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వనస్థలిపురం డివిజన్ పార్థివాడబస్తీలో కాలనీవాసులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, 9 ఏళ్లలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించిందన్నారు. మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, తనను మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, నాయకులు కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, ఖైసర్, మధుగౌడ్, వేములయ్యగౌడ్ పాల్గొన్నారు.

వడ్డెరలకు రెండు అసెంబ్లీ సీట్లు కేటాయించాలి

కాచిగూడ: అసెంబ్లీ ఎన్నికల్లో వడ్డెరలకు అత్యధిక జనాభా కలిగిన కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి టికెట్లు కేటాయించాలని ఆల్ ఇండియా వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల వెంకటేశం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. కుత్బుల్లాపూర్‌లో 35 లక్షల వడ్డెర జనాభా ఉందని, శేరిలింగంపల్లిలో 40లక్షలు ఉందన్నారు. కుత్బుల్లాపూర్ నుంచి గుంజ శ్రీనివాస్, శేరిలింగంపల్లి నుంచి జైపాల్‌కు కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్లు కేటాయిస్తే వారిని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో గెలిపించుకుంటామన్నారు.

బతుకమ్మ సంబురాలకు ఏర్పాట్లు పూర్తి



హస్తినాపురంలో బతుకమ్మల కోసం అమ్మకానికి సిద్ధంగా ఉన్న పూలు

దిల్‌సుఖ్‌నగర్: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీగగా నిలిచే బతుకమ్మ సంబురాలు నేటి (శనివారం) నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. బతుకమ్మల తయారీ కోసం పూల కొనుగోలుదారులతో శుక్రవారం మలక్‌పేటజోన్ పరిధిలోని రహదారులు, చౌరస్తాలు కిటకిటలాడాయి. కాలనీలు, చౌరస్తాలు, చెరువుల వద్ద బతుకమ్మ ఆడేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇలా ఉండగా, ఒకపక్క బతుకమ్మ సంబురాలు, మరోపక్క దేవీనవరాత్రులు, ఇంకో పక్క ఎన్నికల హడావుడి మొదలు కావడంతో కాలనీల్లో సందడి వాతావరణ నెలకొంది.

ఉత్సవాలకు ఆహ్వానం

పహాడీషరీఫ్: ఈనెల 15 నుంచి ప్రారంభం కానున్న మామిడిపల్లి బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాల్సిందిగా కమిటీ సభ్యులు శుక్రవారం మంత్రి సబితారెడ్డిని ఆహ్వానించారు. ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల వెంకటేష్, 11వ డివిజన్ కార్పొరేటర్ శివకుమార్, బీఆర్‌ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరేందర్‌గౌడ్ మంత్రికి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి

కాచిగూడ: ఆర్టీసీ ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేయనున్నట్లు కాచిగూడ డిపో మేనేజర్ రఘు ప్రకటించారు. ఆర్టీసీ కాచిగూడ డిపో మేనేజర్‌గా శుక్రవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సులను నడుపనున్నట్లు తెలిపారు. హయత్‌నగర్ -1 డిపో నుంచి బదిలీపై కాచిగూడ డీఎంగా రఘు వచ్చారు.

అభివృద్ధిని జీర్ణించుకోలేకే దుష్ప్రచారం

బీఆర్‌ఎస్ నాయకురాలు ధనలక్ష్మీ వెంకట్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న ధనలక్ష్మి

మన్సూరాబాద్: ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష పార్టీల నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్‌ఎస్ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మీ వెంకట్‌రెడ్డి విమర్శించారు. డివిజన్ పరిధి లెక్చరర్స్ కాలనీలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, ఎల్‌బీనగర్ నియోజకవర్గం ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందిందంటే కేవలం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పనితనం వల్లే సాధ్యమైందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చకు రావాలని సవాలు చేశారు. చేతకాని దద్దమ్మలా తప్పుడు కరపత్రాలను ముద్రిస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా నాయకులు తేజస్విని, అనిత, మమత, పద్మ, మాలతి, శైలజ, రాధిక, పారిజాత, సుష్మిత, లీల, సాయికుమారి, ధనలక్ష్మి, నవ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయాలకు నిలయంగా మహేశ్వరం

- మంత్రి సబితారెడ్డి
- మీర్‌పేటలో కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశం



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

మీర్‌పేట: భవిష్యత్‌లో మహేశ్వరం నియోజకవర్గం మరో హైటెక్ సిటీగా అభివృద్ధి చెందుతుందని మంత్రి సబితారెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి మీర్‌పేట కార్పొరేషన్ జిల్లెలగూడ ఎస్‌వైఆర్ కన్వెన్షన్‌లో జరిగిన కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధుల ఆత్మీయ సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో మెడికల్ కళాశాల, మెట్రో ట్రైన్‌తో పాటు ఫాక్స్‌కాన్ వంటి సంస్థ ఏర్పాటు కానున్నాయని అన్నారు. అదే విధంగా రెండు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్, రూ.4 కోట్లతో డైట్ కళాశాల, మన ఊరు మనబడిలో భాగంగా రూ.32 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, మీర్‌పేటలో నూతన జూనియర్ కళాశాల, విద్యాలయాల్లో అదనపు తరగతి గదులు, రూ.300 కోట్లతో ముస్లిం మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలకు శంకుస్థాపనలు చేశామని, దీంతో నియోజకవర్గం విద్యాలయాలకు నిలయంగా మారిందని చెప్పారు. ముఖ్యంగా మీర్‌పేట, బడంగ్‌పేట, పరిసర మున్సిపాలిటీల్లో గొలుసుకట్టు చెరువులను రక్షించడంతో పాటు పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దామని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని.. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలని మంత్రి కోరారు. సమావేశంలో మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి, యువనాయకులు కౌశిక్‌రెడ్డి, మీర్‌పేట పార్టీ అధ్యక్షుడు కామేష్‌రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.